క్లుప్తంగా

25న విద్యుత్ వినియోగదారుల గ్రీవెన్స్ డే

మిర్యాలగూడ అర్బన్ : విద్యుత్ వినియోగదారుల గ్రీవెన్స్ డేను ఈనెల 25న స్థానిక ట్రాన్స్‌కో డివిజన్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు డీఈ ఎం.శ్రీనివాసచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వినియోగదారుల గ్రీవెన్స్ డేను సెల్‌ఫోరం రామాంజనాయక్, సీజీఎం మెంబర్ ఫైనాన్స్ వెంకట్ కెఔ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ గ్రీవెన్స్ డేలో నాగార్జునసాగర్, మిర్యాలగూడ నియోజకవర్గాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలపై ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు. వినియోగదారలు తమ ఆధార్ కార్డు, కరెంట్ బిల్లుల రశీదులు తీసుకొని రావాలని సూచించారు.

డిండి ఎస్ఐగా బాలక్రిష్ణ



డిండి : మండల నూతన ఎస్ఐగా సీహెచ్.బాలక్రిష్ణ స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా పని చేసిన బి.రాజు డీఐజీ కార్యాలయానికి బదిలీ కావడంతో నల్లగొండ వీఆర్‌లో ఉన్న ఎస్ఐ.బాలకృష్ణ డిండికి వచ్చారు. మండలంలోని శాంతి భద్రల పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని ఎస్ఐ కోరారు.

రైల్వే ట్రాక్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలి

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని వెంకటాద్రిపాలెం సమీపంలోని ఎఫ్‌సీఐ రైల్వే ట్రాక్ వద్ద కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మించాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన రైల్వే ట్రాక్ వద్ద మాట్లాడుతూ.. ఉదయం 10:30గంటలకు, 12గంటల సమయంలో రెండు సార్లు ట్రాక్‌మీదుగా గూడ్స్ వ్యాగిన్ వెళ్లగా ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకుని ఇబ్బందులు పడ్డారని, నిత్యం రద్దీగా ఉండే 167జాతీయ రవదారిపై తక్షణమే ఫ్లైఓవర్ నిర్మించాలని కోరారు.

అంజయ్య మృతి సీపీఐకి తీరని లోటు



అంజయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : గువ్వల అంజయ్య మృతి సీపీఐకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో సీపీఐ నాయకుడు గువ్వల అంజయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబాన్ని పార్టీ నాయకులు పరామర్శించారు. అంజయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలగం వెంకటయ్య, నక్క మట్టయ్య, హనుమంతు, నాగయ్య, సైదులు, అచ్చాలు, లింగయ్య, వెంకన్న, జానయ్య, నాగేందర్, రామకృష్ణ, ప్రతాప్, ప్రవీణ్, రాములు పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి



మాట్లాడుతున్న వీరేపల్లి వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ అర్బన్ : ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువులు, యూరియా అందుబాటులో ఉంచాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా కొరత లేకుండా చూడాలని, ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గోవిందరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చౌగాని వెంకన్న, పిల్లుట్ల సైదులు, సూర్యం, బిక్షం, సాయన్న, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నీలగిరిలో ఫుడ్ ఫెస్టివల్



క్యాంటిన్ వద్ద ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్

నల్లగొండ టూటౌన్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యక్రమంలో భాగంగా నీలగిరి మున్సిపాలిటీలోని అన్నపూర్ణ క్యాంటిన్ వద్ద మెప్మా ఆధ్వర్యంలో సోమవారం ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేశారు. వివిధ రకాల ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అహ్మద్, టీఎంసీ శ్రీనివాస్, సీఓలు నర్సింహ, జ్యోతి, అనిల్, రాజు, ఆర్‌పీలు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి సరఫరా అంతంతే

- సరిపడా సరఫరాకాని నీళ్లు
- పెద్దదేవులపల్లిలో అస్తవ్యస్తంగా మంచి నీటి పైప్ లైన్లు
- శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్న మండల ప్రజలు



నర్లకంటి గూడెంలో అధ్వానంగా ఉన్న మంచి నీటి ట్యాంక్

త్రిపురారం : మండల వ్యాప్తంగా గ్రామాల్లో మంచి నీరు సక్రమంగా అందడంలేదు. భగీరథ నీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. దీంతో గ్రామాల్లో మంచి నీరు సరిపోను అందడం లేదుద. దీంతో ప్రజలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిదులు పట్టించుకోవడంలేదు. గ్రామాల్లో సర్పంచ్‌లు లేకపోవడంతో ఎవరిని అడగాలో తెలియడం లేదని ప్రజలు వాపోతున్నారు. గ్రామ ప్రత్యేక అధికారులు గ్రామాలకు రావడంలేదు. పలు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు సైతం సమయానికి రావడంలేదని, వచ్చిన భగీరథ నీటి గురిచి అడిగితే సమస్యను పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. పలు గ్రామాల్లో భగీరథ నీరు సరఫరా చేసే ట్యాంకులు శిథిలావస్థలకు చేరుకున్నాయి. నీటి ట్యాంకులు శుభ్రం చేయకుండా నీరు సరఫరా అవుతుండడంతో నీరు పసుపు రంగులోకి వస్తున్నాయి. రెండు బిందెలకంటే ఎక్కువ నీరు రావడంలేదు. పలువురికి నీటి వల్ల దద్దుర్లు వచ్చిన సందర్భాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవాలని కోరుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం..పెద్దదేవులపల్లికి శాపం

మండలంలోని పెద్ద దేవుల పల్లి గ్రామంలో సుమారు 8500 మంది జనాభా ఉంటుంది. పక్కనే 2 వేల ఎకరాల విస్తీర్ణంలో రిజర్వాయర్ ఉంది. మిషన్ భగీరథ ప్లాంటు కూడా పెద్దదేవులపల్లి రిజర్వాయర్‌కు సమీపంలో ఏర్పాటు చేసి త్రిపురారం, నిడమనూరు మండలాలకు నీటి సరఫరా చేస్తున్నారు. అయినా పెద్దదేవులపల్లి గ్రామానికి భగీరథ నీరు సక్రమంగా అందడం లేదు. అయితే పెద్దదేవులపల్లి గ్రామంలో 45ఏళ్ల కిందట డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ కెమికల్ పరిశ్రమ ఏర్పాటుచేయడంతో భూగర్భ జలాలు పూర్తిగా కెమిల్ వాటర్‌గా మారాయి. బోర్లు, బావులు నుంచి కెమికల్ నీరు రావడంతో గ్రామస్తులు వాటిని వినియోగించుకోవడానికి వీలు లేదు. దీంతో పైపులైన్ల ద్వారా వచ్చే నీటి మీదనే ఆధారపడాల్సి వస్తుంది. పైపులైన్లు ఏర్పాటు చేసి ఏళ్లు గడుస్తుండడంతో నీరు సక్రమంగా రావడంలేదు. భగీరథ నీరు వచ్చినా తక్కువ నీరు వదులుతుండడంతో నీరు సరిపోకపోవడంతో ప్రజలు, మూగజీవాలు అవస్థలు పడాల్సి వస్తుంది. రెడ్డీస్ ల్యాబ్ ఒప్పద్దం ప్రకారం కొత్తపైపులైను ఏర్పాటు చేసి నిత్యం మంచినీరు అందుబాటులో ఉండేవిధగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. భగీరథ నీరు కూడా గ్రామానికి నిత్యం అందేవిధంగా మిషన్‌భగీరథ చర్యలు చేపట్టాలని వేడుకున్నారు.

రంగు నీళ్లు వస్తున్నాయి



గ్రామంలో రెడ్డీస్ ల్యాబ్ పరిశ్రమతో భూగర్భ జలాలు పనికి రాకుండాపోయాయి. పైపులైన్ల ద్వారా వచ్చే నీరు మాత్రమే ఆధారం. కాని సక్రమంగా రాకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ల్యాబ్ వారు నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేసి నీరు అందించాలి. భగీరథ నీరు తక్కువగా రావడం వల్ల సరిపోవడంలేదు. నీరు శుభ్రం లేకుండా పచ్చగా వస్తున్నాయి. శుభ్రంగా వచ్చేవిధంగా చూడాలి.

– ఠాకూర్ బాలరాణి బాయి, మాజీ సర్పంచ్, పెద్దదేవులపల్లి

భగీరథ నీళ్లు సరిపోవడం లేదు



భగీరథ నీళ్లు సక్రమంగా సరిపోవడం లేదు. నీళ్లు సరిపోక ఇబ్బందులు పడుతున్నాం. ఎక్కువ నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. నీరు పసుపు రంగులో వస్తున్నాయి. నీటి ట్యాంకులు శుభ్రం చేసి నీరు అందించాలి. కొన్ని ట్యాంకులు శిథిలావస్థకు చేరుకున్నాయి. మెట్లు ఇరిగిపోయిన ట్యాంకులను ఎలా శుభ్రం చేస్తున్నారో తెలియడం లేదు.

– నవీన్ రెడ్డి, నర్లకంటిగూడెం.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మిర్యాలగూడ : దొండవారిగూడెంలో పథకాల కరపత్రాన్ని ప్రజలకు అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : అధికారం చేపట్టిన కేవలం 18నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని దొండవారిగూడెం, తక్కెళ్లపాడు గ్రామలతోపాటు ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను అందించి మాట్లాడారు. పదేళ్ల బీఆర్‌ఎస్‌పాలనలో సంక్షేమ పథకాలు కేవలం ధనికులకే అందాయే తప్ప, పేదలకు అందలేని, కేవలం కమిషన్ల కోసమే పథకాలను ప్రవేశపెట్టారని ఆరోపించారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

18 పథకాల ప్రచార కరపత్రం పంపిణీ

వేములపల్లి : రాష్ట్రంలోని పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం 18 మాసాల్లో 18 పథకాలు 18రోజులు అనేక కార్యక్రమ కరపత్రాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించకుండా ఇబ్బందులకు గురి చేసిందని, కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18మాసాల్లోనే 18 పథకాలను ప్రవేశపెట్టి ప్రతి లబ్ధిదారుడికి పథకాలను చేరవేసిందన్నారు. అనంతరం వేములపల్లి గ్రామానికి చెందిన దైద రాంబాబుకు రూ.56వేలు, రావులపెంట గ్రామానికి చెందిన ఆందాలపురి అశోక్‌కు రూ.1.20లక్షల సీఎంఆర్‌ఎఫ్ మంజూరు కాగా ఆయన లబ్ధిదారులకు ఆ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, పుట్టల వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, మధు, శ్రీనివాస్‌రెడ్డి, బొంగర్ల వినోద్, గిరి, పేరెల్లి నగేష్, కిరణ్‌రెడ్డి, జానకిరాములు, పాండు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



వేములపల్లి : చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఫౌంటెయిన్‌ను తొలగించాలని రాస్తారోకో



తడకమళ్ల క్రాస్ రోడ్డు వద్ద రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

మిర్యాలగూడ టౌన్ : నల్లగొండ రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న ఫౌంటెయన్‌ను తొలగించడంతోపాటు యాద్గర్‌పల్లి వరకు 100ఫీట్ల రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తూ తడకమళ్ల క్రాస్ రోడ్డు వద్ద బీజేపీ వన్ టౌన్‌శాఖ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలక మండలి ఈ ఫౌంటెన్‌ను ఏర్పాటు చేశారని, దీంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ ఫౌంటెన్‌ను కనీసం తగ్గించి నిర్మించాలని కోరారు. అదే విధంగా తడకమళ్ల క్రాస్ రోడ్డు నుంచి యాద్గార్‌పల్లి గ్రామం వరకు వంద ఫీట్లకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయినప్పటికీ నేటి వరకు కూడా పనులు ప్రారంభించలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాస్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, సీనియర్ నేత బంటు సైదులు, కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, మిర్యాలగూడ నియోజకవర్గ కన్వీనర్ నాగిరెడ్డి, సీతారాంరెడ్డి, వన్ టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు బంటు గిరి, కొంగరి వెంకటరమణ, మూల రాజిరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభి, బొట్టు సోములు, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నక్క రవిబాబు, బంటు యాదగిరి, నక్క శ్రీను, జానాబాయ్, చరణ్ తేజ, బంటు పథ్వీ శ్రీనివాస్ తదితరులున్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి



చాందీ(ఫైల్)

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని జంకుతండాకు చెందిన శతాధిక వృద్ధురాలు ధనావత్ చాందీ(105) సోమవారం మృతి చెందింది. ఆమెకు నలుగురు కుమార్తెలు, కుమారులు ఉన్నారు. ఆమె మృతిపై బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ సంతాపం వ్యక్తం చేశారు.

పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలి

నిడమనూరు : అక్రమాలకు పాల్పడుతున్న నిడమనూరు పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను, ఆ పార్టీ మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వారు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లా డుతూ కొత్త ఇంటి నిర్మాణ అనుమతుల్లో అధిక మొత్తంలో వ సూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొంటేడి శ్రీను వెంట మండల కార్యదర్శి కోటేష్, కుంచెం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మిర్యాలగూడ అర్బన్: ఏఐటీయూసీ అనుబంధ సంఘం కార్, జీప్ అడ్డా నూతన కమిటీని సోమవారం ఆ సంఘం డివిజన్ కార్యదర్శి ఎండీ సయ్యద్ సమక్షంలో ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అధ్యక్షుడిగా షేక్ సయ్యద్, ఉపాధ్యక్షుడిగా షఫీ, ప్రధాన కార్యదర్శిగా ఎండీ.ఖయ్యూం, సహాయ కార్యదర్శిగా ముత్యాల శివ, ప్రచార కార్యదర్శిగా మామిడాల శివ, కోశాధికారిగా బి.వినయ్, కార్యవర్గ సభ్యులుగా ఎం.సురేష్, ఎండి.రియాజ్, బాలరాజ్ లను ఎనుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగానాయక్, పట్టేటి వెంకన్న, గోపనాయక్, పాషా పాల్గొన్నారు.

పాఠశాలలో బోనాల పండుగ



సరస్వతి శిశుమందిర్‌లో అమ్మవారు, పోతురాజుల వేషధారణలో విద్యార్థులు, బోనాలతో టీచర్లు

మిర్యాలగూడ : తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకైన ఆషాఢ మాస బోనాల వేడుకలను పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో సోమవారం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అమ్మవారి వేషధారణాలతో పాటు పోతురాజుల వేషధారణలో అలరించారు. పాఠశాల ఆవరణలో ఉన్న వేప చెట్టుకు సహజసిద్ధమైన అమ్మవారి ఆకృతిని ఏర్పాటు చేసి ఘనంగా బోనాలను అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చెన్నూరు రవికుమార్, రాములు, నాగమణి, స్వాతి, మానస, భవాని, రేణుక, నాగలక్ష్మీ, లావణ్య పాల్గొన్నారు.

విద్యార్థినులకు అండగా షీటీం



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న షీ టీం ఏఎస్ఐ ప్రభాకర్

మిర్యాలగూడ అర్బన్ : విద్యార్థినులకు అండగా షీటీం ఉంటుందని, ఆకతాయిలు వేధింపులకు గురిచేస్తే షీటీంను ఆశ్రయించాలని షీటీం ఏఎస్ఐ ఎన్ ప్రభాకర్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాసనగర్ మహాత్మా జ్యోతీరావుపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం సైబర్ క్రైం, డయల్ 100కాల్ సైబర్ సెక్యూరిటీ ఎటాక్స్ చైల్డ్ మ్యారేజెస్ నేచర్ ఆఫ్ ఆరాస్మెంట్, సెఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ఉమెన్, 1930 చైల్డ్ మ్యారేజెస్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రవీందర్, కళాశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, అధ్యాపకులు పి. నాగలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలని వినతి



సంపత్‌కుమార్ వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నిడమనూరు : కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలని కోరుతూ పలువురు బీసీ సంఘం నాయకులు కాంగ్రెస్ జిల్లా ఇన్‌చార్జ్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సీనియర్ నాయకుడు పసుపులేటి సైదయ్యానాయుడు, నిడమనూరు మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ, పలువురు బీసీ సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. హాలియాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి వచ్చిన ఆయనకు వినతిపత్రం అందజేసి బీసీలకు డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు. నామినేటడ్ పదవుల్లోనూ నల్లగొండ జిల్లా బీసీ సంఘాల నాయకులకు ప్రాధాన్యం దక్కలేదని సంపత్ కుమార్‌కు వివరించారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు బాలునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. సంపత్‌కుమార్‌ను కలిసిన వారిలో పసుపులేటి సైదయ్యానాయడు వెంట కుక్కడాల ఆంజనేయులు, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

హమాలీలకు బీమా సౌకర్యం కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న దేవేందర్‌రెడ్డి

దేవరకొండ : హమాలీలకు సమగ్ర చట్టం రూపొందించి బీమా సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన హమాలీ కార్మికుల సమావేశంలో వారు మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ రేట్లు పెంచినట్లు వారు తెలిపారు. సిమెంట్ షాప్‌ల యాజమాన్యం, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. రెండేళ్లకొకసారి జరిగే అగ్రిమెంట్లో గతంలో ఉన్న రేట్లపై 16శాతం అదనంగా రేట్లు పెంచడం జరిగిందన్నారు. కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందన్నారు. మావేశంలో నూనె వెంకటేశ్వర్లు,వెంకట్రాములు, మల్లయ్య, మారుపాకలసురేష్‌గౌడ్, ఆనంద్, బాలస్వామి, రవి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



చెక్కు అందజేస్తున్న కట్టా మల్లేశ్ గౌడ్

వేములపల్లి : ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి సహకారంతో మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన జెర్రిపోతుల హరీశ్‌గౌడ్‌కు రూ.25వేలు, శెట్టిపాలెం గ్రామానికి చెందిన కంచర్ల పద్మకు రూ.21వేలు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరు కాగా సోమవారం బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కట్టా మల్లేష్‌గౌడ్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఆపదలో ఉన్న పేదలు సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు కట్టా మల్లేష్‌గౌడ్, గౌరు శ్రీనివాస్, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, పందుల జానకి రాములు, సైదులు, గిరిబాబు, వెంకటయ్య, సైదులు, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో జాతీయ ఉత్తమ అవార్డు

మిర్యాలగూడ టౌన్ : పట్టణానికి చెందిన రామకృష్ణనాయక్‌కు జాతీయ ఉత్తమ కరాటే మాస్టర్ అవార్డు వచ్చింది. ఈ అవార్డును ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ గుజ్జల సరళదేవి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం సినీ నటుడు బానుచందర్ చేతుల మీదుగా రామకృష్ణనాయక్ అందుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణానాయక్ మాట్లాడుతూ సుమాన్ షాటోఖాన్ కరాటే అకాడమి ఆఫ్ ఇండియాకు చెందిన తనకు ఈ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కరాటేతో క్రమ శిక్షణ నేరుచ్చుకున్నాన్నారు.



అవార్డు అందుకుంటున్న రామకృష్ణానాయక్

అరకకు డిమాండ్!



పత్తిచేనులో గుంటుక తోలుతున్న రైతు

- ఎకరాకు కూలి రూ.వెయ్యి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : పంటల సాగులో యంత్రాల సాగు వినియోగం పెరిగింది. అయినప్పటికీ రైతులకు ఒక దశలో కాడెడ్లతో అవసరం ఏర్పడుతోంది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో అరకకు ఆదరణ తగ్గలేదు.

ఎకరాకు రూ. వెయ్యి

పత్తి పంటలో గుంట తోలేందుకు గత సంవత్సరం ఎకరాకు రూ. 800 తీసుకోగా, ఈ ఏడాది దానిని రూ. వెయ్యికి పెంచారు. ఒక్కో రైతు రోజుకు సుమారుగా 3 నుంచి నాలుగు ఎకరాల్లో గుంటుకను తోలుతున్నాడు. గుత్తా వారిగా అయితే మూడు ఎకరాలు తొలుతారు. దీంతో కాడెద్దులు ఉన్న రైతులు రోజుకు రూ. 3వేల నుంచి రూ.4వేల వరకు సంపాదిస్తున్నారు. గ్రామాల్లో కాడెద్దులు కనుమరుగవ్వడంతో ఏ గ్రామంలో చూసినా పది, పదిహేను మంది రైతుల కంటే ఎక్కువ లేని పరిస్థితి. దీంతో ఇదే అదునుగా భావించి డిమాండ్ చేస్తున్నారని, దీంతో ఇవ్వక తప్పడం లేదని రైతులు పేర్కొంటున్నారు.

చేతినిండా పని దొరుకుతుంది



నేను నా సొంతంగా రెండు ఎకరాలతో పాటు మరో ఎకరం కౌలుకు తీసుకొని పత్తి పంటను సాగుచేస్తున్నా. పత్తి పంటలో కలుపు నివారణకు గుంటుక అవసరం కావడంతో రెండేళ్ల క్రితం కాడెద్దులను కొన్న. నా సొంత పనులు చేసుకోగా కిరాయికి పోతే ఎకరానికి రూ. వెయ్యి తీసుకుంటున్నా. రెండు నెలల వరకు చేతి నిండా పని దొరుకుతుంది.

– పెద్దబోయిన నాగయ్య, రైతు

గాలి, వానకు ఆస్తి నష్టం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని గాంధీనగర్‌లోని వెంకటరమణ పారబాయిల్డ్ అండ్ గ్రౌండ్ నట్ మిల్లులో ఆదివారం గాలివాన రేకుల షెడ్డు లేచిపోయాయి. దీంతో సుమారు రూ.20లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని మిల్లు యజమాని మాశెట్టి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.

కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్‌కు నివాళి



దొడ్డి కొమరయ్య భవన్‌లో అచ్యుతానందన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్: కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్ పోరాటాలు చిరస్మరణీయమని సీపీఎం నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, తుమ్మల వీరారెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన అచ్యుతానందన్ సంతాప సభలో వారు మాట్లాడారు. అనంతరం అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, బండా శ్రీశైలం, ప్రభావతి, సయ్యద్ హాశం, చినపాక లక్ష్మీనారాయణ, గంజి మురళీధర్, మహమ్మద్ సలీం, పి.నర్సిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, నలపరాజు సైదులు, మన్నెం భిక్షం, ఆవుట రవీందర్, కొండ వెంకన్న, కుంభం కృష్ణారెడ్డి, కోట్ల అశోక్‌రెడ్డి, అద్దంకి నరసింహ, కందుల అశోక్, గుండాల నరేష్, బొల్లు రవీందర్ సర్దార్ అలీ, పాలాది కార్తీక్ పాల్గొన్నారు.